విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 13, ఫిబ్రవరి 2025

నూతన సమగ్ర చట్టాన్ని తేవాలి

కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్ల పాల రామకృష్ణ

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు మండల తహశీల్దార్ ఆఫీస్ ఎదుట కౌలు రైతు సంఘం నాయకులు బుధవారం ధర్నా నిర్వహించారు. కౌలు రైతుల సమస్యలపై కౌలురైతు సంఘం రాష్ట్రసమితి పిలుపుమేరకు ధర్నా నిర్వహించి తాహసిల్దార్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్ల పాల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోశ్రీతీ కోస్తా ప్రాంతాల్లో 80 నుండి 90 శాతం, రాయలసీమలో 60 శాతం, ఉత్తరాంధ్రలో 70శాతం కౌలు వ్యవసాయం కొనసాగుతోంది. అన్ని పంటల్లోనూ, అన్ని ప్రాంతాల్లోనూ కౌలు వ్యవసాయం రోజు రోజుకు విస్తరిస్తున్నది. మన రాష్ట్రంలో వ్యవసాయమంటే కౌలు వ్యవసాయమే అనేది స్పష్టమవుతుంది. వాణిజ్య పంటలు, ఆహార పంటలు, అపరాలు, ఉద్యాన పంటలు, కూరగాయలు తదితర పంటలు పండిస్తున్న కౌలురైతులకు మాత్రం ప్రభుత్వంనుండి ఎటువంటి పథకాలు, బ్యాంక్ రుణాలు ఏమి అదంటంలేదన్నారు. కనీసం కౌలుగుర్తింపు కార్డులు కావాలన్నా భూయజమాని సంతకం ఉండాలని "ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కుల చట్టం 2019"లో నిబంధనలు ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వడ్డీ వ్యాపారస్తుల కనుసన్నల్లోనే కౌలు సేద్యం జరుగుతున్నది. పండించిన పంటలు కూడా మద్దతు ధరలు దక్కకపోవడంతో సాగు భారాలు పెరిగి కౌలు రైతులు అప్పుల్లో కూరుకుపోయి తీర్చే మార్గంలేక అతి చిన్న వయస్సులోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తనం చేశారు.

గ్రామ సభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండానే వాస్తవ సాగుదారులను గుర్తించి వారికి కౌలుగుర్తింపు కార్డులు జారీ చేయాలని, గుర్తింపు కార్డులు పొందిన వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం సాగు చేస్తున్న భూమి దామాషాన్ని బట్టి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రూ. 2 లక్షల వరకు హామీలేని పంట రుణాలు మంజూరు చేయాలని, కౌలుగుర్తింపు కార్డులు పొందలేని కౌలురైతులకు కౌలుమిత్ర గ్రూపు ఏర్పాటు చేసి వడ్డీ రాయితీ పంటరుణాలు అందించాలని, భూమిలేని కౌలురైతులందరికి అన్నదాత సుఖీభవ పథకం కింద తక్షణమే రూ.ఎం 20వేలు పెట్టుబడి సాయం అందించాలి. కౌలురైతులు పండిస్తున్న అన్ని పంటలకు బీమా పథకాన్ని వర్తింపజేసి ప్రీమియం మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలన్నారు.కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బి.రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండారు శివ, మహిళా సమైక్య మండల నాయకురాలు సరస్వతి, లలితమ్మ, లక్ష్మీదేవి,రైతులు హనుమన్న, గోవిందు, తొలిసే నాయక్, ఓబులే సు, కె ఈశ్వరయ్య, రమణ నాయక్, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు పట్టణాల్లో 2 సెంట్ల స్థలం ఇవ్వాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్పయాదవ్

విశాలాంధ్ర-శింగనమల: సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు పేదలకు ఇంటి స్థలాలు పక్కా గృహాలను ప్రభుత్వం మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం శింగనమల మండలం కోరివిపల్లి, జూలాకాలువ గ్రామాలలో గ్రామస్తుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో అర్హులైన పేదలు ఇంటి స్థలాలు లేక ఇంటినిర్మాణినికి లబ్ధిదారుల దగ్గర నగదులేక ప్రభుత్వం ఇచ్చే నగదు మెత్తం సరిపోక, అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని, ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ప్రకారం కాపురాలకు అనుగుణంగా ఉండే స్థలాలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు గానీ ప్రైవేటు స్థలాలు గానీ గుర్తించి స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే గృహ నిర్మాణానికి 5 లక్షలురూపాయలు అందించి కంకర, సిమెంట్, ఇనుము ఇతర వస్తువులను ఉచితంగా అందించా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులుమధుయాదవ్ చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఓబులపతి, రామాంజనేయులు, ప్రభాకర, నారాయణస్వామి, నల్లమ్మ, తిరుపాలమ్మ, నాగవేణి, లక్ష్మిదేవి, రేణుక, మహాలక్ష్మీ ఆదెన్న, రామాంజనేయులు శంకరయ్య వీరనాగప్ప తదితరులు పాల్గొన్నారు.

స్కూలు కాంప్లెక్స్ సమావేశాలను పాత పద్ధతి ప్రకారమే నిర్వహించాలి

ఎస్‌టీయూ డిమాండు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : స్కూలు కాంప్లెక్స్ సమావేశాలను పాత పద్ధతి లోనే నిర్వహించాలని జిల్లా ఎస్‌టియు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం ఎస్‌టీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎస్ రమణా రెడ్డి అధ్యక్షతన జిల్లా ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్నాము చిన్న పిల్లలు, ఉన్నత పాఠశాలల విద్యార్థులు 3, 4 కిలోమీటర్లు నడిచి ఇళ్లకు చేరుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వారికి కనుగనంగా ఉపాధ్యాయ ఉపాధ్యాయులు సూచన మేరకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ ఉపాధ్యాయులు నిర్వహించే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు అర్ధ రోజు కాకుండా మహిళా ఉపాధ్యాయ ఉపాధ్యాయులను దృష్టిలో పెట్టుకొని రోజంతా జరుపుకొనేటంట్లు పాతపద్ధతి ప్రకారమే సమావేశాలు నిర్వహించుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి.సూర్యుడు, రాష్ట్ర కార్యదర్శి కె.చంద్రశేఖర్ రాష్ట్ర కౌన్సిలర్ శివయ్య, ఆచారి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు నాగభూషణ,ఉపాధ్యాయు వాణి కన్వీనర్ జి.కిషోర్, ఎస్ సురేష్ బాబు, కృష్ణమోహన్, ఫణి భూషన్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వి.రాజశేఖర్ జిల్లా కార్యదర్శి జి.మల్లికార్జున, మండల నాయకులు బాజ్జీ నాయక్, శ్రీనివాసులు, రామకృష్ణ, పాల్గొన్నారు.

కౌలురైతుల సంక్షేమం కోసం నూతన సమగ్ర చట్టాన్ని తేవాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్

విశాలాంధ్ర-శింగనమల : కౌలు రైతుల సంక్షేమం కోసం వెంటనే సమగ్ర చట్టాన్ని తేవాలని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బ్రహ్మయ్యకు సిపిఐ ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో వాణిజ్య పంటలు, ఆహార పంటలు, అపరాలు, ఉద్యాన కూరగాయలు, తదితర పంటలు పండిస్తున్న కౌలు రైతులకు మాత్రం ప్రభుత్వం నుండి ఎటు వంటి పథకాలు అందంటంలేదని పేర్కొన్నారు. పండించిన పంటలు కూడా మద్దతు ధరలు దక్కకపోవడంతో అప్పుల్లో కూరుకుపోయి ఈ ఎనిమిది నెలల కాలంలో 97 మందికి పైగా రైతాంగం ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇందులో 70 నుంచి 80 శాతం కౌలు రైతులు ఉండడం బాధాకరవం అన్నారు. సమగ్రమైన కౌలురైతుల చట్టం తీసుకొస్తారని వ్యవ సాయశాఖా మంత్రి అచ్చెం న్నాయుడుకు ఈ మొమరాండం పంపాలని కోరారు. గ్రామ సభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండానే వాస్తవ సాగుదారులను గుర్తించి వారికి కౌలుగుర్తింపు కార్డులు జారీ చేయాలని, రూ.2 లక్షల వరకు హామీలేని పంట రుణాలు మంజూరు చేయాలని, భూమిలేని కౌలురైతులందరికి అన్నదాత సుఖీభవ పథకం కింద తక్షణమే 20వేలు పెట్టుబడి సాయం అందించాలని, అన్ని పంటలకు బీమా పథకాన్ని వర్తింపజేసి ప్రీమియం మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలని కోరారు. కౌలు రైతులు పండిస్తున్న పంటలను ఇ-పంటలో నమోదు చేసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునే విధంగా వెసలుబాటు కల్పించాలని, ఇటీవల కాలంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతు, కౌలురైతులకు తక్షణమే ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చేనేతకార్మిక సంఘం మండల కార్య దర్శి, చేనేత మధు, సీపీఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, ఆదినారాయణ, నరసింహారెడ్డి రూప్లానాయక్, చంద్రా నాయక్, నల్లప్ప, రాముడు,రాజు, మీరాన్ సాబ్ పాల్గొన్నారు.

కౌలు రైతులను అన్ని విధాలా ఆదుకోవాలి

విశాలాంధ్ర-శింగనమల: కౌలు రైతుల రక్షణ సంక్షేమం కోసం నూతన సమగ్రమైన చట్టాన్ని తీసుకురావాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రామాంజ నేయులు ఆధ్వర్యంలో పుట్లూరు మండల తహసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వీటి రామాంజనేయులు రైతు సంఘం మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ, రైతు సంఘం మండల కార్యదర్శి సత్తార్, గోపాల్ యాదవ్‌లు మాట్లాడుతూ కౌలు రైతులకు మాత్రం ప్రభుత్వం నుండి ఎటువంటి పథకాలు బ్యాంకు రుణాలు అందక అవస్థలు పడుతున్నారని, భూమి సాగు చేస్తున్న కౌలు రైతులకు భూ యజమానులు సంతకం పెట్టడానికి ముందుకు రావడం లేదని, ఈ కారణంగా కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొందలేకపోతున్నారన్నారు, కౌలు సేద్యం చేసుకుంటూ వడ్డీ వ్యాపారస్తులను మేపుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో కౌలు రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏపీ రైతు సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రైతు సంఘం నాయకులు అంకిరెడ్డి, బాల నరసింహుడు, నాగలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు మృతి

నివాళులర్పిస్తున్న సిపిఐ నాయకులు

ఏఐఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు మహేష్ (ఫైల్ ఫోటో)

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకుడు మహేష్ బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం వేమయ్య యాదవ్, అనంతపురం జిల్లా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున, రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి పి రామకృష్ణ, కళ్యాణదుర్గం నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి ఎం.రమేష్, అనంతపురం రూరల్ సహాయ కార్యదర్శి జి.నరేష్, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు కల్లప్ప తదితరులు కొత్తపల్లి వెళ్లి భౌతిక కాయంపై పూలమాలవేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మహేష్ మృతి చాలా బాధాకరమని అందరితో కలివిడిగా ఉంటూ ఆప్యాయంగా అందర్నీ పలకరించే వారిని, విద్యార్థి ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూ అనేక ఉద్యమాల్లో పాల్గొనడం జరిగిందని మహేష్ చిన్న వయసులోనే చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు.

వేసవిలో తాగునీటి సమస్య రానివ్వం

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పీఏబీఆర్ జలాశయం, ముద్దలాపురం వాటర్ ప్లాంట్ పరిశీలన

విశాలాంధ్ర- అనంతపురం అర్బన్: గత ప్రభుత్వంలో వేసవి వచ్చిందంటే తాగునీటి సమస్య కనిపించేదని కానీ ఈసారి అలాంటి పరిస్థితి ఉండదని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.జిల్లాలోని పీఏబిఆర్ జలాశయం తో పాటు ముద్దలాపురం పంపు హౌస్‌ను ఆయన పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు రాధాకృష్ణ, నరసింహలతో కలిసి క్షేత్రస్థాయిలో ఉన్న లోటుపాట్ల గురించి ఆరా తీశారు. పిఏబిఆర్ జలాశయంలో నీరు ఎంత మేర ఉంది, ముద్దలాపురం వాటర్ ప్లాంట్‌లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అన్న అంశాల గురించి తెలుసుకున్నారు. పైప్‌లైన్, వాల్స్, మోటార్ల పనితీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో వేసవి వచ్చిందంటే తాగునీటి సమస్య కనిపించేదని సరైన నిర్వహణ లేక లీకేజీలు, మోటార్ల మరమ్మతులు ఉండేవని అందుకే తాము ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నగరానికి ప్రస్తుతం ఉన్న 61 ఎం.ఎల్.డి ప్లాంట్‌తో పాటు మరో 16ఎం.ఎల్.డి వాటర్ ప్లాంట్ అందు బాటులోకి వచ్చిందని ఇకనుంచి నగరంలో రెండు రోజులకు ఒకసారి వచ్చే కాలనీల్లో కూడా ప్రతిరోజు నీరు సరఫరా అవుతుందన్నారు. ప్రస్తుతం రెండు మోటార్లు నిరంతరాయంగా పనిచేస్తున్నాయని అవి మరమ్మతులకు గురైతే, అదనంగా మరో రెండు మోటార్లు ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. 770 హెచ్.పీ మోటర్ కూడా అందుబాటులో ఉందన్నారు. పీఏబీఆర్‌లో 3.5 టిఎంసిల నీరు ఉందని.. నగరానికి టిఎంసి నీరు సరిపోతుం దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనంతపురం జిల్లాపై ప్రత్యేక అభిమానం ఉందని సాగు, తాగునీటి సమస్య ఎక్కడా లేకుండా చర్యలు తీసుకుంటున్నారన్నారు. కొందరు మినరల్ వాటర్ పేరుతో ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, నీటి విక్రయాలు చేస్తున్నారని వారిపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బాలాంజినేయులు, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, పావురాల శేఖర్, టీడీపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నాగభూషణం పాల్గొన్నారు.

ఆదాని కోసమా మోదీ అమెరికా పర్యటన ?

సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం: ఆదాని కాపాడడానికి కోసమే మోదీ అమెరికా పర్యటన చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ భావిస్తున్నామని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆదానిపై అమెరికా తమ దేశంలో న్యూయార్క్ జిల్లా కోర్టులో కేసు నమోదు చేసిందన్నారు. ప్రపంచంలోనే 6300 కోట్లు పెట్టుబడులు సేకరించి, అమెరికా దేశంలో 15 వందల కోట్లు సేకరించడం జరిగిందన్నారు. భారతదేశంలో ఐదు రాష్ట్రాలలో లంచాలు ఇవ్వడానికి ప్రయత్నించడంలో గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి 1750 కోట్లు ముడుపులు చెల్లించడం జరిగిందన్నారు. అమెరికాలో చట్టాలు ఉన్నాయి కాబట్టి అమెరికాలో పెట్టుబడులు సేకరించినందుకు భారతదేశంలో ముడుపులు చెల్లించినందుకు సాగర్ ఆధాని,ఆదాని 8 మందిపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. మోదీ అమెరికాకు పోకముందే . ట్రంప్ వచ్చిన తర్వాత ఈ కేసును సంబంధించి ఆపివేయడం జరిగిందన్నారు. ద్వారా ఆధాని కంపెనీలకు షేర్ వాల్యూ పెరిగిందని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ అధికారానికి వచ్చి 11సం అవుతున్నప్పటికీ మొదట్లో నరేంద్ర మోదీ యువతకిచ్చిన వాగ్దానం ప్రతి సంవత్సరం రెండు కోట్ల మందికి ఉపాధి కల్పిస్తానని చెప్పడం జరిగిందన్నారు. దీని ప్రకారం చూసుకుంటే 11 సంవత్సరాలకు గాను 22 కోట్ల మంది యువతకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. నరేంద్ర మోదీ యువతకు ఉపాధి కల్పించినట్లయితే భారతదేశంలో ఉన్న యువత అమెరికాకు వలసల పోయి ఉద్యోగాలు వెతుక్కుంటున్నారన్నారు. ఇటీవల జరిగిన సంఘటనలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధికారంలోకి రాగానే వివిధ దేశ ప్రజలు ఉద్యోగాలు చేస్తూ చదువుకుంటున్నారు. భారతదేశ నుంచి ఉద్యోగాల కోసం అమెరికాకు వెళ్లిన మన యువతను అమెరికా ప్రభుత్వం వెనక్కి పంపించే విధి విధానాల్లో భాగంగా యువతకు చేతులకు, కాళ్లకు సంకెళ్లు వేసి ఇండియాకు పంపించినప్పుడు నరేంద్ర మోడీ స్పందించకపోవడం సరికాదన్నారు. స్పందించకపోగా మహా కుంభమేళలో పుణ్య స్థానాలు నిర్వహిస్తున్నారంటే యువత పట్ల ఆయనకున్న ప్రేమ ఎటువంటిదో తెలుస్తోందన్నారు. పుల్వామాల్లో ఉగ్రవాదులు 44 మంది జవాన్లను మట్టు పెడుతుంటే ఏమాత్రం స్పందించకుండా రాజస్థాన్‌లో చిత్ర పరిశ్రమకు సంబంధించి కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. కొలంబియా, మెక్సికో దేశస్తులు అమెరికాలో ఉంటున్న వారి యువతను కాపాడడం కోసం కమిటీలు వేసి వారికి రక్షణ కల్పిస్తూ వాళ్ల దేశానికి పిలిపించుకున్నారన్నారు. వారికి మన దేశ యువత పట్ల ఎటువంటి వైఖరి ఉందో తెలుస్తోందని పేర్కొన్నారు.

అర్హులైన పేదలకు ఇంటి స్థలం ఇల్లు మంజూరు చేయాలి

సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య

విశాలాంధ్ర-శింగనమల : పుట్లూరు మండలం చింతకుంట గ్రామ శాఖ కార్యదర్శి డి . పెద్దన్న ఆధ్వర్యంలో సొంత ఇల్లు లేని నిరుపేదల ఇండ్ల వద్దకు వెళ్లి ఇంటి స్థలం మూడు సెంట్లు కేటాయించి ఇంటి నిర్మాణానికి 5,లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఇంటింటికి తిరిగి అర్హులైన వారందరికీఅర్జీలు సిపిఐ నాయకులు అర్జీలు రాసి ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుట్లూరు సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య హాజరైనారు , అనంతరం ఆయనమాట్లాడుతూ!

చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు వైయస్సార్ ప్రభుత్వం పట్టణాలలో ఒక సెంటు, పల్లెల్లో ఒకటిన్నర సెంటు ఇచ్చారని,ఆ స్థలాలలో ఇల్లు కట్టుకునేందుకు సరిపోక , కూటమి ప్రభుత్వాలు అధికారంలోకి వస్తే పల్లెల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు, ఇంటి స్థలం కేటాయించి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామనివాగ్దానం చేశారని, అర్హుల నిరుపేదలకు ఇంటి స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి సరిపడే ఇటుక, ఇనుము, సిమెంటు, కడ్డీలు, లబ్ధిదారులకి ప్రభుత్వం ఉచితంగా అందించి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, చెప్పిన వాగ్దానాన్ని వెంటనే అమలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ధనాంజి, సూర్యనారాయణ, రఘువీరుడు, బాల రంగడు పాల్గొన్నారు.

కసాపురంలో భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తాం

విశాలాంధ్ర-గుంతకల్లు: కసాపురం దేవస్థానం అభివృద్ధి లో భాగంగా.. ఆసీన్ ఇన్ఫరా కాన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ చీఫ్ డిజైన్ ఇంజనీర్ అల్లంకొండ రామాంజనేయులు వారి బృందంచే రూపాకల్పన చేసిన మాస్టర్ ప్లాన్ డిజైన్స్‌ను బుధవారం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పరిశీలించారు. నియోజకవర్గం ప్రజలతో, దాతలతో గంగా నిలయం షెడ్‌లో సమీక్ష సమావేశం, పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో శ్రీ స్వామి వారి దర్శనార్థమై విచ్చేయు భక్తులకు సకల సౌకర్య వసతి ఏర్పాట్లు చేయు విషయమై సూచనలు సలహాలు తీసుకున్నారు. ఆగమ శాస్త్రపకారం ప్రకారం ఎటువంటి లోపాలు లేకుండా మాస్టర్ ప్లాన్ రూపొందించ వలయునని రామాంజనేయులుకు సూచించారు మాస్టర్‌ప్లాన్ ప్రకారము కసాపురం గ్రామస్తులను కూడా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ సతీష్ ఆలయ అధికారులు, కూటమి నాయకులు కసాపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రీ సర్వే పనులను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-పామిడి : రీసర్వే పనులను పారదర్శకంగా నిర్వహించాలని సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం రీ సర్వే జరుగుతున్న పామిడి మండలంలోని కాలాపురం,గార్లదిన్నె మండలంలోని కల్లూరు పైలెట్ గ్రామాలలో పనులను పరిశీలిం చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, రీ సర్వే నిర్వహించే బృందం ప్రతి రోజు గ్రామంలో నిర్ణీత సమయంలో రీ సర్వే పనులు ప్రారంభించాలన్నారు.రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మండల సర్వేయర్లు సమన్వయంతో పనిచేస్తూ రీ సర్వేను విజయ వంతంగా పూర్తి చేయాలన్నారు. రీ సర్వే నిర్వహించే సందర్భంలో గ్రామ సరిహద్దులు, బ్లాక్ సరిహద్దులు, ప్రభుత్వ స్థలాలు సరిహద్దులను పక్కగా నిర్ణయించాలన్నారు.రీ సర్వే గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాచి సందేహాలను సైతం నివృత్తి చేయాలన్నారు. రైతుల సమక్షంలోనే సర్వే పనులు నిర్వహించాలన్నారు. తహసీల్దారులు ప్రతిరోజు రీ సర్వే పనుల మీద సమీక్ష నిర్వహించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు పివికె కె బీటెక్ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-జెఎన్టియుఏ : పీవీకెకె ఇంజనీరింగ్ కళాశాల లో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న కరణం శుహృత సింహ ఫిబ్రవరి 9న విజయవాడలో వారియర్స్ షో తోకన్ అసోసియేషన్ కరాటే ఇండియా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో అండర్ 21 క్యాటగిరిలో పాల్గొని వెండి పథకాన్ని సాధించాడు. కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె కృష్ణ కిషోర్ విద్యార్థిని దృశ్యాలువతో ఘనంగా సన్మానించారు.

జెఈఈ పరీక్షలో సత్తా చాటిన గుత్తి విద్యార్థి

విశాలాంధ్ర-గుత్తి : పట్టణానికి చెందిన కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీ గుత్తి రఘురాం కుమారుడు వెంకట రాజా నందకిషోర్ జెఈఈ మెయిన్స్‌లో మంగళవారం ప్రకటించిన ఫలితాలలో 99.65 శాతం ఉత్తీర్ణత సాధించి గుత్తి పట్టణానికి వన్నె తెచ్చారు. ఈ విద్యార్థి జాతీయ స్థాయి ఫుట్బాల్ విద్యార్థి జమ్ము కాశ్మీర్లో శ్రీనగర్‌లో జాతీయ స్థాయి అండర్-19 ఫుట్‌బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్‌కు నాయకత్వం వహించాడు. ఆర్‌డిటి సంస్థ నిర్వహిస్తున్న ఫుట్‌బాల్ అకాడమీకి ఎంపికై హైస్కూల్ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం చేశాడు కోట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

బళ్లారి - గుండ్లపల్లి రోడ్డును జాతీయ రహదారిగా మార్చండి

కేంద్ర రవాణా మంత్రిత్వశాఖ కార్యదర్శికి ఎంపిలు, ఎమ్మెల్యే వినతి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: బళ్ళారి-ఎస్.గుండ్లపల్లి ప్రధాన రోడ్డును జాతీయ రహదారిగా గుర్తిస్తూ అభివృద్ధి చేయాలని కేంద్ర రవాణా మంత్రిత్వశాఖ కార్యదర్శి ఉమా శంకర్‌కు ఎంపీలు బికే పార్థసారథి, అంబికా లక్ష్మీ నారాయణ, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఢిల్లీలోని కేంద్ర రవాణా కార్యాలయం లో బుధవారం వినతిపత్రం సమర్పించారు. కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాలను కలిపే ఈ అంతరాష్ట్ర రహదారిపై నిత్యం బళ్ళారి, రాయదుర్గం ప్రాంతంలో ఇనుప ఖనిజ సంబంధిత పరిశ్రమలు, ఇతరత్రా భారీ పరిశ్రమలకు చెందిన పెద్ద వాహనాలు, కంటయినర్లు వందల సంఖ్యలో వెళుతుంటాయని పేర్కొన్నారు. దీంతో పరిసర గ్రామాల ప్రజలు వాయు కాలుష్యంతో జబ్బుల బారిన పడుతున్నారని వెల్లడించారు. కర్ణాటకలోని బళ్ళారి నగరం నుండి ఆంధ్ర పరిధిలోని ఉద్దేహాల్, బొమ్మనహాల్, కనేకల్లు, కళ్యాణదుర్గం మీదుగా తిరిగి కర్ణాటకలోని పావగడ, తుమకూరు ప్రధాన పట్టణాలకు వెళ్ళడానికి ఈ రహదారి కీలకమని తెలియచేశారు. బళ్ళారి మీదుగా వెళ్లే 67వ నెంబర్ జాతీయ రహదారి (బళ్ళారి బై పాస్) నుండి 52 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారి వేపరాళ్ల వద్ద 544డి జాతీయ రహదారితో కలుస్తుందని తెలిపారు. తుమకూరు నుండి కొరటగేరే, మడకశిర, పావగడ, కళ్యాణదుర్గం మీదుగా వేపరాళ్ల వరకు ఉన్న రహదారిని జాతీయ రహదారిగా మార్చడానికి కేంద్రం ఇదివరకే అంగీకరించిందని గుర్తు చేశారు. రెండు రాష్ట్రాలను కలిపే బళ్ళారి బైపాస్ నుండి ఎస్.గుండ్లపల్లి వరకున్న ఈ 52 కిలోమీటర్ల పొడవైన రోడ్డును జాతీయ రహదారిగా గుర్తిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని విన్నవించారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని డి.హీరేహల్ మీదుగా వెళుతున్న 150ఏ జాతీయ రహదారిపై డి.హీరేహల్ మండల కేంద్రంలో బ్రిడ్జి నిర్మాణంపై స్థానికులు అభ్యంతరం చెపుతున్న విషయాన్ని దృష్టికి తీసుకెళ్లారు.

రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులుగా సి.నాగప్ప

విశాలాంధ్ర-అనంతపురం: మంగళవారం జరిగిన రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా సమితి సమావేశం సమావేశంలో సి.నాగప్ప జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలలో పాల్గొన్నాని గుర్తించి ఆ అనుభవంతో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక చేశారని ఆయన చెప్పారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన నాగప్ప మాట్లాడుతూ... రజక వృత్తిదారుల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తామన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 13, ఫిబ్రవరి 2025

హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి తగిన ప్రణాళికలు చేపట్టాలి

– కలెక్టర్ టీఎస్ చేతన్

విశాలాంధ్ర-పుట్టపర్తి : హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి ఆర్థిక పురోగతికి సంబంధించిన ప్రణాళికలు చేపట్టాలని కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో హిందూపురం నియోజకవర్గ విజన్ ప్రణాళిక పనులపై పిజిఆర్ఎస్, హౌసింగ్ లేఅవుట్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అభివృద్ధి ప్రణాళికలు, వివిధ పాఠశాలల విలీనం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న వనరులను దృష్టిలో పెట్టుకొని ఐదు సంవత్సరాలలో నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సూచించారు. స్థానిక ప్రజా ప్రతినిధులను స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకొని సమస్యలు పరిష్కరించాలన్నారు. స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు తగు డేటాను రూపొందించుకోవాలన్నారు. వ్యవసాయ రంగం, అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగం, సేవారంగం, పర్యాటక రంగం తదితర రంగాలపై కార్య చరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని వృద్ధిరేటు 15 శాతం సాధించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. టిడ్కో గృహాలు తో పాటు ఇతర గృహ నిర్మాణాల కోసం శనివారం లోపు ఎంత భూమి అవసరం, లబ్ధిదారులు ఎందరు అనే డేటా ఇవ్వాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణానికి భూ సేకరణ కోసం ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను పరిష్కరించాలని సూచించారు.

పింఛన్ల పంపిణీలో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా మండలాల అధికారులు సమావేశాలు నిర్వహించుకొని అభివృద్ధిపై సమీక్షించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్ కుమార్, డిఆర్‌డిఏ పీడీ నరసయ్య, హిందూపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, డిఇఓ క్రిష్టప్ప, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, ఎంపీడీవోలు నరసింహమూర్తి, శివకుమార్, రమణమూర్తి, లేపాక్షి, హిందూపురం, చిలమత్తూరు తహసిల్దారులు సౌజన్య లక్ష్మి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే జిల్లా విస్తృత స్థాయి సదస్సును విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బత్తలపల్లి రోడ్డు సిఎన్బి ఫంక్షన్ హాల్‌లో ఈనెల 13వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా విస్తృతస్థాయి సదస్సును విజయవంతం చేయాలని ధర్మవరం డివిజన్ అధ్యక్షులు జానపాటి మోహన్, ప్రధాన కార్యదర్శి జాంపుల అజయ్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి సభా అధ్యక్షులుగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు శ్రీ సత్యసాయి జిల్లా- సి. పుల్లయ్య, సదస్సు ప్రారంభకులుగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ తో పాటు ముఖ్య అతిథులుగా రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మాత్యులు జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు అనగానీసత్యప్రసాద్, ఆర్థిక శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి, బీసీ సంక్షేమ, చేనేత అండ్ జౌళి శాఖ మాత్యులు ఎస్ సవితమ్మ తో పాటు విశిష్ట అతిథిగా పార్లమెంటు సభ్యులు బి కే.పార్థసారథి హాజరవుతున్నట్లు వారు తెలిపారు. గౌరవ అతిథులుగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ప్రత్యేక అతిథులుగా జిల్లా కలెక్టర్ చేతన్, జిల్లా ఎస్పీ రత్న, ఆత్మీయ అతిథులుగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ధర్మవరం ఆర్డీవో మహేష్, ధర్మవరం డిఎస్పీ హేమంత్ కుమార్ పాల్గొంటారని, అదేవిధంగా ప్రత్యేక ఆహ్వానితులుగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి. సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శి చందు జనార్ధన్, జాతీయ కార్యదర్శి సోమ సుందర్, జాతీయ కార్యవర్గ సభ్యులు సురేష్ కుమార్, ఎం. ప్రసాద్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఏచూరి శివ, జిల్లా అధ్యక్షులు ఎల్. హరికృష్ణ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, ఐజేయు కౌన్సిల్ సభ్యులు శ్రీనివాసులు, ఏపీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ సభ్యులు జీవీ నారాయణ పాల్గొంటున్నారని తెలిపారు. కావున జిల్లాలోని పాత్రికేయులందరూ కూడా సకాలంలో ఈ జిల్లా విస్తృతస్థాయి సదస్సులో పాల్గొని, విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ విస్తృత సాయి సదస్సులో పాత్రికేయుల సమస్యలు, తదితర అంశాలు కూడా ఉంటాయని తెలిపారు.

సేంట్ ఫ్యాక్టరీని తనిఖీ చేసిన కర్ణాటక పోలీసులు

విశాలాంధ్ర-అగళి : మండల పరిధిలోని హుళ్లేకేరా దేవరాహల్లి గ్రామసమీపంలోని సేంట్ ఫ్యాక్టరీని బుధవారం తనిఖీ నిమిత్తం వచ్చిన కర్ణాటక పోలీస్లను ఎచ్ డి హళ్లి గ్రామస్థులు కార్‌కు అడ్డుతగిలారు. తనిఖీల పేరిట చిత్రదుర్గ జిల్లా హొళలు గేరే సర్కిల్ సీఐ చిక్కన్నా నవరు తోపాటు సిబ్బంది బుధవారం ఇంతకుమునుపు ఫ్యాక్టరీకి గంధపు చెక్కులు అందించిన చమన్ బాషా ను వెంటపట్టుకొని ఉదయం ఫ్యాక్టరీ కి చేరుకొన్నారు. పోలీస్‌లు తనిఖీల పేరిట ఫ్యాక్టరీ లో పనిచేస్తున్న వర్కర్ లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానికులు త్యాగరాజుతో పాటు పలువురు పోలీస్ లను చుట్టాముట్టారు. ఇంతకుమునుపు అదే పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్నా ఎస్ఐ సదరు సేంట్ ఫ్యాక్టరీకి గంధపు చెక్కులు ఇచ్చిన చమన్ బాషాను సేంట్ ఫ్యాక్టరీ కి తీసుకువచ్చి పరిశీలించి సెంటిల్మెంట్ చేసుకొని వెళ్లారని మళ్ళీ,మళ్లీ స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వకుండా రావడంపై మండిపడ్డారు.

కర్ణాటక ప్రాంతంలో తోటలో పెంచిన గంధపు చెట్లను దొంగలించుకొని వెళ్లారని పిర్యాదులు రావడంతోనే దర్యాప్తు నియమిత్తం వస్తున్నామని సీఐ చిక్కన్న నవరు వివరించారు. కాని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వకుండా రావడం సరికాదని ఎఎస్ఐ శ్రీరాములు అన్నారు. మడకశిర సీఐ రాజకుమార్ స్థానిక ఎస్ఐ వీరేష్ తోను ఈ కేసు సంబందించిన విషయాలను కర్ణాటక పోలీస్ లు చర్చించారు.

రథాన్ని పరిశీలించిన ఆలయ చైర్మన్

విశాలాంధ్ర-లేపాక్షి : లేపాక్షిలో శివరాత్రి ఉత్సవాలకు సంబంధించి రథాన్ని బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ నెల 26వ తేదీన శివరాత్రి పండుగను దృష్టిలో ఉంచుకొని బెంగళూరు వారిచేత ప్రత్యేక అలంకరణకు దానితో పాటు రథంలో ఏవైనా లోపాలు ఉన్నాయా లేదా అనే వాటిపై క్షుణ్ణంగా పరిశీలించారు.

రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

పసుపు,కుంకుమ చీరతోగంగమ్మ తల్లికి జల హారతి ఇచ్చిన మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: రాయలసీమను రతనాల సీమగ మారుస్తాం, కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవితమ్మ తెలిపారు. మండల పరిధిలోని గొల్లపల్లి రిజర్వాయర్ లో బుధవారం జలహారతి చేశారు. రెండేళ్ళ తరువాత గొల్లపల్లి రిజర్వాయర్ నుండి నీటిని వదిలారు. అనంతరం మీడియాతో మంత్రి సవిత మాట్లాడూతు పెనుకొండకు గొల్లపల్లి రిజర్వాయర్ తెచ్చి,చంద్రబాబు నాయుడు కియాను తీసుకువచ్చారని తెలిపారు. గత వైసిపి పాలనలో అభివృద్ధికి నోచుకోని రాష్ట్రానికి మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాకే పూర్వ వైభవం వచ్చిందన్నారు,పోలవరం పూర్తి చేసి బెనకచర్ల డ్యాంను పూర్తి చేసి ప్రతి రైతుకు కృష్ణా జలాలు అందించి, ప్రతి రైతు పంటకు ప్రాణం పోస్తామన్నారు. సంపద సృష్టించాలి, పరిశ్రమలు రాష్ట్రానికి తీసుకురావాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడుపుతు, ఇరిగేషన్ ప్రాజెక్టలను మొదలు పెట్టి,కాలువల వైండింగ్ కోసం 3,650 కోట్లు విడుదల చేసిన ఘనత చంద్రబాబుదేదని అన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు సీఎం చంద్రబాబు పెద్ద పీట వేస్తున్నారని, రాయలసీమ రైతుల జీవనాడి హంద్రీ నీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకమని తెలిపారు. శ్రీశైలం జలాశయం నుంచి కృష్ణా వరద నీటిని మళ్లించి,సాగు, తాగునీటిని అందించడానికి ఈ ప్రాజెక్టును రూపొందించారు. రాష్ట్ర విభజన తరువాత అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.1,030 కోట్లతో హంద్రీ-నీవా తొలి దశ విస్తరణ పనులకు శ్రీకారం చుట్టిందని, ప్రాజెక్టులో 80% పనులు కూడా పూర్తయ్యాయి. వైసీపీ ప్రభుత్వం రాకతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి.కేవలం 20 శాతం పనులు కూడా వైసీపీ ప్రభుత్వం చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. కనీసం ప్రాజెక్టుల గేట్లకు గ్రీజ్ కూడా పెట్టలేదన్నారు. కరవు సీమలో పుష్కలంగా కృష్ణా జలాలు మళ్లించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెలుతోందన్నారు. 1.90 టీఎంసీల నీటి సామర్థ్యం కలిగిన గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి పెనుకొండ, హిందూపురం, మడకశిర నియోజకవర్గాలకు చెందిన 265 చెరువులు నింపుతున్నామని తెలిపారు. ఈ 265 చెరువుల ద్వారా 42,772 ఎకరాలకు నీరందిస్తామన్నారు. ఈ గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మించడం ద్వారా పెనుకొండ, హిందూపురం మరియు మడకశిర నియోజకవర్గాల్లో తాగునీటి కష్టాలు తీరాయని స్పష్టం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సహా పలు పరిశ్రమలకు గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి నీరందిస్తున్నామని, తద్వారా ప్రత్యక్షంగా వేల మందికి, పరోక్షంగా లక్షల మందికి ఉపాధి పొందుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ పార్టీ శకం ముగిసిందని జగన్ లండన్ వెళ్ళి వచ్చిన తర్వాత మైండ్ దొబ్బిందని 144 సంవత్సరాలకు ఒకసారి జరిగే మహాకుంభమేళలో జగన్ మోహన్ రెడ్డి, నాయకులు, పోయి గంగా, యమునా, సరస్వతి నదుల సంగమం వద్ద పుణ్యస్నానాలు చేసిన, ఆ పార్టీ చేసిన అరాచకాలుకు మోక్షం రాదన్నారు.

మేము వ్యవసాయం చేస్తున్నాం.. గుర్తింపు కార్డులు ఇవ్వండి

– కౌలు రైతులు నిరసన

విశాలాంధ్ర-తనకల్లు : మేము వ్యవసాయం చేస్తున్నాం .. గుర్తింపు కార్డులు ఇవ్వాలని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట కౌలు రైతులు నిరసన తెలిపారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్ఐ మల్లికార్జునరావుకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో అనేక మార్పులు చోటు చేసుకోవడంతో కౌలు రైతులు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారు 70 శాతం కౌలు రైతుల వ్యవసాయం కొనసాగుతోంది అన్ని పంటల్లోనూ అన్ని ప్రాంతాలలోనూ రోజురోజుకు విస్తరిస్తున్నారు మన రాష్ట్రంలో వ్యవసాయమంటే కౌలు రైతుల వ్యవసాయమేనని, వాణిజ్య ఆహార ఉద్యానవన పంటలు పండించడంలో ముందు వరుసలో ఉన్నారు. కౌలు రైతులకు మాత్రం ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు బ్యాంకు రుణాలు అందటం లేదని. కనీసం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు కావాలన్నా భూ యజమాను ప్రమేయం లేనిది గుర్తింపు కార్డులు కూడా దక్కటం లేదు కౌలు రైతులకు సబ్సిడీ విత్తనాలు ఎరువులు బ్యాంకు రుణాలు రుణాలు ఏవి దొరక్క వడ్డీ వ్యాపారుల కబంధహస్తాల్లో కౌలు సేద్యం సాగుతున్నది పండించిన పంటకు మద్దతు ధర దొరకపోవడంతో సాగు బారాలు పెరిగి అప్పుల్లో కూరుకు పోయారు తీర్చే మార్గం లేక కౌలు రైతులు అతి చిన్న వయసులోనే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు ఎనిమిది నెలల కాలంలో 97 మందికిపైగా రైతాంగం ఆత్మహత్య చేసుకున్నారు ఇందులో 70 నుంచి 80 శాతం కౌలు రైతులే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. అందువల్ల సమగ్రమైన కౌలు రైతుల చట్టం వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ సభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండా వాస్తవ సాగుదారులకు గుర్తించి వారికి కౌలు రైతుల గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. కౌలు రైతులను గ్రూపులు ఏర్పాటు చేసి వడ్డీ రాయితీ పంట రుణాలు అందించాలని, అన్నదాత సుఖీభవ పథకం కింద తక్షణమే రూ.20 వేలు పెట్టుబడి సాయం అందించాలని, కౌలు రైతుల పండిస్తున్న అన్ని పంటలు బీమా పథకాన్ని వర్తింపజేయాలని, ప్రీమియం మొత్తాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాలి ప్రకృతి విపత్తు చీడ పీడలు సంబంధించి పంటలు దెబ్బతిన్న సందర్భాలలో బీమా పరిహారం ఇన్ పుట్ సబ్సిడీ కౌలు రైతులకు అందించాలి కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఇక్బాల్ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు చౌడప్ప నాయకులు రామన్న వేమన్న రమణ శివ పాల్గొన్నారు.

పొట్టమర్రిలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-బత్తలపల్లి : మండల కేంద్రంలోని పోట్లమరి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కదిరి వ్యవసాయ పరిశోధనా స్థానం తెగుళ్ల శాస్త్ర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బివి భాస్కర్ రెడ్డి, డాక్టర్ ఆర్ నరసింహులు, డాక్టర్ ఎం.రమేష్ నాయక్ వేరుశనగ సమగ్ర యాజమాన్యం గురించి రైతులకు పూర్తి అవగాహన కల్పించారు.. తర్వాత క్షేత్ర సందర్శన చేసి వివిధ పంటలకు సంక్రమించే చీడపీడలు, వాటి నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు, 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధారకార్డు తరహాలో రైతులకు అందించనున్నామని సొంత భూమి గల ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేసుకుంటేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పథకాలు రాయితీలు పెట్టుబడులు బీమా, కనీస మద్దతు ధర అందుతుందని వెల్లడించారు. తప్పనిసరిగా అందరూ రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించిన గుర్తింపు కార్డు కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి జి.ఓబిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ఉపేంద్ర, వి.ఎస్ఏ ముత్యాలప్ప, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని బేవనహళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మంజువాణి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులు, రోగులకు అందుతున్న సేవలను విచారించారు. యన్ సీ డీ సర్వే 3.0 పీహెచ్‌సీలో డెలివరీ సేవలు, రిజిస్టర్‌లు ల్యాబ్ సేవలు డెలివరీ రూమ్, వ్యాక్సినేషన్ రికార్డులు పరిశీలించారు. ఈహెచ్ఆర్ అభ ఐడీన్ ప్రతిరోజు 24 గంటలు సిబ్బంది పీహెచ్‌సీలో ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారిని పద్మజ, ఎంపిహెచ్ఓ మల్లప్ప, ఎంపీహెచ్ఎస్ వెంకటరమణ, కళావతి, ఫార్మసిస్ట్ విశ్వనాథ్, ల్యాబ్ టెక్నీషియన్ ఆదిల్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

16న జిల్లా సీనియర్ పురుషుల హాకీ జట్టు ఎంపిక పోటీలు..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 16వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీ సత్యసాయి జిల్లా సీనియర్ పురుషుల హాకీ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు, శ్రీ సత్య సాయి జిల్లా హాకీఅసోసియేషన్ కార్యదర్శి బంధనాదం సూర్య ప్రకాష్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఎంపికైన సీనియర్ పురుషుల జట్టు హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో 2025-మార్చిలో గుంటూరులో జరిగే 15వ రాష్ట్రస్థాయి సీనియర్ హాకీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ ఎంపిక పోటల్లో పాల్గొని సీనియర్ క్రీడాకారులు 01-01-1991 తర్వాత జన్మించి ఉండాలని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికెట్ తీసుకొని రావలెనని తెలిపారు.

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిన్న తంబి చిన్నప్ప తెలిపారు. బుధవారం పట్టణంలోని జివిఇ జెడ్పి ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో జి. అలేఖ్య, ఎన్. చరిత, వి. సృజన అనే విద్యార్థులకు పాఠశాల హెడ్మాస్టర్, స్వచ్ఛంద సేవా సంస్థల వారి చేతుల మీదుగా మెమెంటోలు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తల్లం నారాయణమూర్తి, సభ్యులు మనోహర్ గుప్తా, రమేష్, కార్యదర్శి మంజునాథ్ పాల్గొన్నారు.

లయోలా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో... మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానములలో భవాని, ప్రణవి, మోక్షిత్ వారికి వన్ టౌన్ ఎస్ఐ కేతన చేతులు మీదుగా మెమొంటోస్ సర్టిఫికెట్లను అందజేశారు. ఎస్సై కేతన్న మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సంస్థ చేస్తున్న ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. తల్లిదండ్రుల, గురువులకు విలువ కట్టలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయోలా పాఠశాల కరెస్పాండెంట్ శంకర్ నాయుడు, సభ్యులు కోనాపురం సాయిప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 7వ తేదీ నుండి 12వ తేదీ వరకు (ఆరు రోజులు)అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ అభివృద్ధి కమిటీ, ప్రధాన అర్చకులు తిరుమల తిరుపతి సుదర్శనచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. 6వ రోజు సుప్రభాత సేవ, పుష్పయాగము, మంత్ర పుష్పము ద్వాదశ నైవేద్యం, మహా దాసిర్వ వచనం కార్యక్రమాలను అర్చకులు సుదర్శన చార్యులు వారి శిష్య బృందం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సేవాదాతలుగా మంచు కండి మంజువాని, కీర్తిశేషులు గాదంశెట్టి ప్రకాష్ గుప్తా వ్యవహరించారు. సూర్యప్రభ వాహన దాతలుగా జగ్గా చంద్రకళ, జగ్గా సాయి శివరాం, జగ్గా మౌనిక, అశ్వవాహన దాతలుగా మంచు కండి మంజువాని కీర్తిశేషులు గాదంశెట్టి ప్రకాష్ గుప్తా నిర్వహించారు. కార్యక్రమంలో గణపతి సచ్చిదానంద దత్త జాన బోధ సభ ట్రస్టు కమిటీ సభ్యులు మేటికల కుళ్లాయప్ప, దత్త శివ, బేల్లే నాగప్ప, సాగా సురేష్, శంకర సంజీవులు, రంగా, శీన, గుద్దటి రామాంజనేయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వేదిక్ మాథ్స్ పోటీల్లో ప్రతిభ

విశాలాంధ్ర-ధర్మవరం : మండల పరిధిలోని నాగులూరు గ్రామం వద్ద ఉన్న రూపా రాజా పీసీఎంఆర్ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఉషశ్రీ రాష్ట్రస్థాయి వేదిక్ మాథ్స్ పోటీలలో ప్రతిభ కనబరచారని పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ తెలియజేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతో పాటు వివిధ పోటీ పరీక్షలు నిర్వహించి విజ్ఞానం పెంపొందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విశ్వం ఎడిటెక్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన స్టార్ జూనియర్ లెవెల్ 3 రాష్ట్రస్థాయి వేదిక్ మాథ్స్ పోటీలలో పాల్గొని తృతీయ స్థానం పొందడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. చైర్మన్ హర్షవర్ధన్ తో పాటు డైరెక్టర్లు రూపా రాధాకృష్ణ, జగదీష్, కర్రస్పాండెంట్ నాగమోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు, ఉషశ్రీకు అభినందన తెలియజేశారు.

తోలుబొమ్మలాట కళాకారుడికి సత్కారం

విశాలాంధ్ర-ధర్మవరం : మండల పరిధిలోని నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మలాట కళాకారుడు, గురువు షిండే చిదంబరరావుకు బొంబాయిలో ఇటీవల అతని ప్రదర్శనకు ఘన సత్కారం లభించింది. ఈ సందర్భంగా చిదంబరం మాట్లాడుతూ బొంబాయి లోని కేటీ ఏరియాలో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి తోలుబొమ్మలాట కళాకారుల ప్రదర్శన నిర్వహించారని, ఈ ప్రదర్శనలో తనతో పాటు 8మంది కళాకారులు పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ తరఫున ప్రదర్శించిన మా తోలుబొమ్మలాట అందరిని విశేషంగా ఆకట్టుకుందని తెలిపారు. తాను 48 సంవత్సరాలుగా తోలుబొమ్మలాట కళాకారుడుగా, గురువుగా ఉంటున్నానని, భారత దేశం, లండన్, జర్మనీ, స్పెయిన్, ఈజిప్ట్, మెక్సికో, ప్యారిస్, ఫ్రాన్స్, ఒమెన్ మస్కట్ దేశాలలో ప్రదర్శనలు ఇవ్వడం తనకు గర్వంగా ఉందని, భారతదేశ సంస్కృతి కళలను చేయడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రధాని మోడీతో కూడా తాను ప్రశంసలు అందుకున్నట్లు చెప్పారు.ప్రభుత్వాలు కళాకారులను దుకునే దిశలో చర్యలు చేపట్టాలని కోరాడు.

ప్రతి రైతు ఐడిని నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల వ్యాప్తంగా రైతు సేవ కేంద్రాలలో గుర్తింపు కార్డులు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి ఎం.నటరాజు తెలిపారు. ప్రతి రైతు 11 అంకెల సంఖ్య ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య యూనిక్ ఐడి ఆధార్ కార్డు తరహాలో కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. వ్యవసాయాన్ని పూర్తిగా ఆధునికరణ చేసుకోవడానికి కార్డులు ఇవ్వనుందని, ఈ ఐడి కార్డు తీయించుకోని రైతులకు ఈ సబ్సిడీలు వర్తించవన్నారు. పాసు పుస్తకం,ఆధార్ జిరాక్స్ తీసుకొని వెళ్లాలని తెలిపారు.

పంచాయతీకి పన్నులు చెల్లించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు మేజర్ గ్రామ పంచాయతీ ప్రజలు పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్నులు, కులాయి పన్నులు, షాపింగ్ గదుల బకాయిలు, తక్షణమే చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని బుధవారం సర్పంచ్ రాధా ,కార్యదర్శి శ్రీనివాసరెడ్డి కోరారు.

ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-సోమందేపల్లి : మండల కేంద్రంలోని ఈనెల 24న తాడేపల్లి బైపాస్ పిడి రోడ్‌లో గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యాలయం వద్ద జరిగే ఉపాధి కూలీలు ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం కరపత్రాలను జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బాలస్వామి విడుదల చేశారు. ఉపాధి కూలీలకు 200 రోజులు ఉపాధి పని కల్పించాలని, రూ.700లు ఇవ్వాలని తెలిపారు అంజనమ్మ తిమ్మయ్య రంగస్వామి ఆంజనేయులు రామాంజి నమ్మ పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం

విశాలాంధ్ర-అమరాపురం : మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్న లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవాన్ని బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి తెల్లవారుజామున అభిషేకం, అర్చనలు, విశేష పూజలు చేశారు. ఉత్సవమూర్తిని మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకుని రథంలో ఆసీనులు చేశారు. భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ బ్రహ్మరథాన్ని లాగారు. బ్రాహ్మణులకు శంకర్ నారాయణరావు, శ్రీనివాస్ కుమార్ నాగరాజేష్‌కుమార్ చంద్రశేఖర్, రాఘ వేంద్ర గుప్తా అన్నసంతర్పణ చేశారు.

రోడ్డు నిర్మాణానికి రూ.20 వేల విరాళం

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని సింగేపల్లి గ్రామంలోని ప్రధాన రోడ్డు వంక ను దాటుకొని వెళ్లే పరిస్థితి గతంలో ఉండేది. గ్రామస్తుల ఐక్యమత్యంతో ఆర్డిటి సంస్థకు రూ.లక్ష డి.డి.రూపంలో చెల్లించడంతో స్పందించిన ఆ సంస్థ వారు 20 లక్షల రూపాయలు నిధులను కేటాయించింది. ఈ నిధులతో చెక్ డాం నిర్మాణం చేసి దానిపైన రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్ రూ.20వేలు రోడ్డు నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ క్రమంలో గ్రామస్తులు ఆర్డిటి సంస్థకు టీడీపీ నాయకుడికి ధన్యవాదాలు తెలిపారు.

జీవితంపై విరక్తి చెంది అంగన్వాడీ ఆయా ఆత్మహత్య..

విశాలాంధ్ర-అగళి : మండల పరిధిలోని వడగుంట నహళ్లి గ్రామానికి చెందిన సరోజమ్మ 45 ఇంట్లో ఎవరూ లేని సమయంలో బుధవారం ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎఎస్ఐ శ్రీరాములు తెలిపిన వివరాలు.. ముగ్గురు కూతుర్లకు వివాహం చేసి అత్తారింటికి పంపి ఒంటరిగా నివసిస్తున్నది. ఒక్కగానొక్క కుమారుడు తుంకూర్‌లో ఉద్యోగం చేస్తూ ఉన్నాడు. మూడేళ్ల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ కొద్దిరోజుల క్రితం బెంగళూరులోని విక్టోరియా హాస్పిటల్ కి వెళ్లి చికిత్స చేయించుకుని వచ్చింది. ఆత్మహత్మ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

కొల్హాపురి మహాలక్ష్మి రథోత్సవంలో ఉషశ్రీ

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల పరిధిలోని మాగచెరువు గ్రామంలో వెలిసిన శ్రీ కొల్హపరి మహాలక్ష్మి రథోత్సవంలో మాజీమంత్రి, వైసీసీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో వుండాలని ప్రార్థించారు. జెడ్పిటీసీ డీసీ అశోక్, మండల వైసీపీ కన్వీనర్ గజేంద్ర దగ్గరుండి అమ్మవారు ఉత్సవంలో మాజీ మంత్రి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో గుడిపల్లి కళ్యాణ్ ఈశ్వర్ ఎంపీటీసీ నాగప్ప భక్తులు పాల్గొన్నారు.

నేడు అంగన్వాడీ టీచర్ల పోస్టుకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ మహేష్, ఆధ్వర్యంలో ధర్మారం పట్టణంలోని వివిధ వార్డుల్లో గల అంగన్వాడి టీచర్లు, ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలను గురువారం నిర్వహించున్నట్లు సిడిపిఓ లక్ష్మీ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మొత్తం 94 మంది దరఖాస్తు చేసుకోగా 66 మందిని దరఖాస్తులో తప్పులు ఉన్నందున తొలగించామన్నారు. 29 మందికి ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజేంద్రనగర్-4, రాంనగర్-3లలో రెండు టీచర్ పోస్టులు, మల్లేనిపల్లి సంజయ్ నగర్ -1, సి బత్తలపల్లి, దుర్గానగర్-1, రాంనగర్-7, రాంనగర్-3 గల కేంద్రాలలో ఈ పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు.

ప్రైవేట్ బస్సు డ్రైవర్‌పై ఆటో డ్రైవర్ల దాడి..

విశాలాంధ్ర-లేపాక్షి : ప్రైవేటు బస్సు నడుపుతూ జీవనం చేసుకుంటున్నా గొంగుటపల్లికి చెందిన ప్రైవేటు బస్సు డ్రైవర్ సోమశేఖర్ పై సిరివరం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్లు ఆకతాయిలు దాడి చేసి గాయపరిచిన సంఘటన బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఎప్పటిలాగే ప్రతిరోజు ప్రైవేటు బస్సును తీసుకొని హిందూపురం నుండి చిక్కబల్లాపురం వెళ్లే డ్రైవర్ సోమశేఖర్ బుధవారం ఉదయం సిరివరం బస్టాండ్ ఆవరణంలో ప్రయాణికుల కోసం బస్సు ఆపగానే మా ఆటో సీట్లు ఎలా తీసుకెళ్తావని ఆటో డ్రైవర్లు గొడవ పెట్టుకున్నారు. అంతటితో సద్దుమణిగిన వివాదం మధ్యాహ్నం తిరుగు ప్రయాణంలో వస్తున్న బస్సును బస్టాండ్ ఆవరణంలో నిలిపి ఒక్కసారిగా పదిమందికి పైగా డ్రైవర్ కండక్టర్ పై విచక్షణారహితంగా దాడి చేశారు. బస్సులో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా ఉలిక్కిపడి ప్రాణ భయంతో పరుగులు తీశారు. అనంతరం అక్కడున్న కొంతమంది సర్ది చెప్పిన వినకుండా ఆకతాయిల డ్రైవర్ పై దాడికి యత్నిస్తున్న సమయంలో పక్కనే ఉన్న ఓ దుకాణంలో తలదాచుకొని బయటపడినట్టు డ్రైవర్ సోమశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేసట్టారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండలంలో నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మేకల చెరువులోని అరవ వాండ్ల పల్లి, ఎదురుదొన గ్రామాల్లో మామిడి రైతులకు ఉద్యాన అధికారి ఎస్ ప్రతాప్ రెడ్డి ప్రస్తుతం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం మామిడి పంట పూత దశలో ఉన్నందువల్ల చెట్లకు ఎరువులు వేసి నీటి సదుపాయం కల్పించాలని తెలిపారు. వీలైనంతవరకు పురుగు మందులు పిచికారీ చేయరాదని, ఒకవేళ ఇదివరకు పోషకాలు పిచికారి చేయనిచో ఇప్పుడు 13-0-45 5 గ్రాములు ప్రతి లీటర్‌కు, ఫార్ములా 4 5 గ్రాములు ప్రతి లీటర్ కు ,బోరాన్ రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. హరినాథరెడ్డి, సున్ను బాషా రైతులు పాల్గొన్నారు.

ఆయా పోస్టుకు ఆర్డిఓ ఆఫీసులో ఇంటర్వ్యూ

విశాలాంధ్ర, తాడిమర్రి మండల పరిధిలోగల చిల్ల కొండపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో ఆయా పోస్టు ఖాళీ ఉన్నందున నేడు ధర్మవరం ఆర్డీవో ఆఫీసులో ఇంటర్వ్యూలు నిర్వహించబడును

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 13, ఫిబ్రవరి 2025

గాయత్రి కాలనీ చీకటిమయం..

ట్రాన్స్కో అధికారుల నిర్లక్ష్యం

విశాలాంధ్ర-పామిడి : పామిడి పట్టణంలోని గాయత్రి కాలనీ కరెంటు లేక ఏడాది కాలంఅవుతున్నా ట్రాన్స్కో అధికారులు పట్టించుకోవడం లేదని నిర్లక్ష్యం వహిస్తున్నారని మండల సిపిఐ పార్టీ మండల ట్రాన్స్కో అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కె.రహీం మాట్లాడుతూ గత ఏడాది క్రితం ప్లాట్ఫారం నిర్మించుకోండి చెప్పారు కాలనీవాసులందరూ కలిసి చందాలు వేసుకొని నిర్మించారు. ఆశ్వరు తక్కువ ఉన్న ట్రాన్స్ఫారం తెచ్చారని, దానివల్ల ఓల్ట్ టేజ్ తక్కువ రావడంతో ఆ ట్రాన్స్ఫారంను వేరే ప్రాంతానికి మార్చారు. గాయత్రి కాలనీని మరచిపోయారని, అప్పటి నుంచి కాలనీ అంతటా విద్యుత్ లేక కాలనీవాసులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని, 7,10వతరగతి పరీక్షలు దగ్గర పడుతుండటంతో విద్యార్థులు చదువులు కొనుటకు తీవ్ర కష్ట తరంగా వుందన్నారు. ట్రాన్స్ఫారం నిర్మించి కాలనీ అంతటా వెలుగులు నింపాలని కోరారు.వారంలోపు నిర్మించని ఎడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు.బుధవారం విద్యుత్ కార్యాలయంలో పిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో కె.రహీం, నారాయణస్వామి,సారంబి, ఇమామ్, మహమ్మద్ రఫీ, షఫీ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

బోరుబావులకు విద్యుత్ సక్రమంగా ఇవ్వాలని రైతులు ధర్నా

విశాలాంధ్ర - అగళి : ఆగలి మండలం ఎంఎం పాళ్యం గ్రామానికి చెందిన బోరుబావులు కింద ఉన్న రైతులకు బోరుబావులకు విద్యుత్ సరఫరా సక్రమంగా ఇవ్వాలని రోజుకు ఒక గంట మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తున్నారని రైతులు శివన్న శాంతరాజు మంజునాథ్ శివకుమార్ రంగప్ప గోవిందరాజులు గిరి యప్ప దేవరాజు నాగరాజు సదాశివ సదాశివరెడ్డి తదితరులు వాపోయారు గత నాలుగు రోజులుగా బోరు బావులకు విద్యుత్ సరఫరా లేదని ఆవేదన వ్యక్తం చేశారు అధికారులను విచారిస్తే లోవల్టే సమస్య ఉంది అందుకు విద్యుత్తు సరఫరా సరిగా కావడం లేదని త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేస్తున్నారు నేడు కూడా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టు నున్నట్లు వారు తెలిపారు.

అంగన్వాడీల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ

విశాలాంధ్ర-కదిరి టౌన్: కదిరి, నల్లచేరువు ఐసీడీఎస్ ప్రాజెక్టుల నందు ఖాళీగా ఉన్న అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ పోస్టుల భర్తీకి బుధవారం ఇంటర్వ్యూ లు నిర్వహించారు. కదిరి ఆర్డీఓ వివియస్ శర్మ అధ్యక్షతన నిర్వహించిన ఇంటర్వ్యూ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వరలక్ష్మి, డిప్యూటీ డియంహెచోఓ నాగేంద్ర నాయక్, కదిరి, నల్లచేరువు సీడీపీఓ లు రాధిక, జయంతి తటితరులు పాల్గొన్నారు.

దారి కోసం పచ్చని పంట ధ్వంసం

విశాలాంధ్ర-నార్పల :మండలపరిధిలోని గంగనపల్లి గ్రామంలోని దారి విషయంలో రైతు పత్తిపాటి రామాంజనేయులకు చెందిన బీర తోటను కొంతమంది వ్యక్తులు ధ్వంసం చేశారు. రైతు పత్తిపాటి రామాంజనేయులుకు చెందిన 15 ఎకరాల్లో సాగుచేసిన పట్టా పొలంలో బీర పంటను జెసిబి వాహనాలతో, మోహన్, శ్రీనివాసులు, చెన్నకేశవులు, వెంకటస్వామి, బాబు మరో 10మంది కలిసి చేతుల్లో వేటకొడవళ్ళు తీసుకువచ్చి దౌర్జన్యపూరితంగా పంటను ధ్వంసం చేశారు. అయితే వారికి ఎలాంటి హక్కు లేనప్పటికీ దారి వదలాలని చెప్పి పచ్చని పొలాన్ని జెసిబితో ధ్వంసం చేసి, డ్రిప్పు పరికరాలను ధ్వంసం చేశారు. దీంతో 10 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధిత రైతు ఈ విషయాన్ని తెలుసుకుని నార్పల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

ఈ ఘటనకు సంబంధించి ఎస్సై సాగర్ కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టామని తెలిపారు.

రోగుల కోసం నిర్మించిన వెయిటింగ్ హాల్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల వెయిటింగ్ కోసం వీణ ఎనర్జీ లిమిటెడ్ వారి సహకారంతో నిర్మించిన వెయిటింగ్ హాలును ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బందితోపాటు వీణ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీ నిర్వాహకులు పాల్గొన్నారు.

జేఈఈ పరీక్షలో సత్తా చాటిన విద్యార్థి

విశాలాంధ్ర-గుత్తి : పట్టణానికి చెందిన కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీ గుత్తి రఘురాం కుమారుడు వెంకట రాజా నందకిషోర్ జె ఈ ఈ మెయిన్స్లో మంగళవారం ప్రకటించిన ఫలితాలలో 99.65 శాతం ఉత్తీర్ణత సాధించి గుత్తి పట్టణానికి వన్నె తెచ్చారు. ఈ విద్యార్థి జాతీయ స్థాయి ఫుట్బాల్ విద్యార్థి జమ్ము కాశ్మీర్లో శ్రీనగర్ లో జాతీయ స్థాయి అండర్-19 ఫుట్బాల్ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ కు నాయకత్వం వహించాడు. ఫుట్బాల్ గేమ్ అంటే మక్కువ ఉన్న ఇతను ఆర్ డిటి సంస్థ నిర్వహిస్తున్న ఫుట్బాల్ అకాడమీకి ఎంపికై హై స్కూల్ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం చేశాడు ఈ విద్యార్థి గేమ్స్ లో జాతీయ స్థాయి వరకు వెళ్లి క్రీడలతో పాటు విద్యా వికాసం కలిగి మంచి ఉత్తీర్ణత సాధించినందుకు పుర ప్రజలు, కోట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, తోటి ఉపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి కూడా స్పోర్ట్స్లో ఎక్కువ ఆసక్తి కనపరచి విద్యా పరంగా కూడా విద్యార్థులు మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

తాగునీటి సమస్య పరిష్కారం

టీడీపీ మండల కన్వీనర్ గోర్తీ రుద్రమ నాయుడు

విశాలాంధ్ర-యాడికి: తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి పంచాయతీ పరిధిలోని పిన్నేపల్లి లేఅవుట్, పిన్నేపల్లి గ్రామాల్లో తాగునీటి సమస్య ఉండడంతో బుధవారం టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, ఆర్ డబ్ల్యు ఎస్ జేఈఈ దేవకుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాజ్, 5వ సచివాలయం పంచా యతీ సెక్రటరీ శోభారాణి గ్రామంలో పర్యటించి పైప్ లైన్లను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న పాత పైప్ లైన్ ల స్థానంలో నూతన పైప్ లైన్ నిర్మాణము కొరకు పంచాయతీ నిధులతో వచ్చేవారం కొత్త పైపులైన్ నిర్మిస్తామని గ్రామస్తులకు తెలిపారు. కొత్త పైపులైన్ నిర్మిస్తే గ్రామస్తులందరికీ తాగునీరు సక్రమంగా అందుతాయని గ్రామస్తులు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకుడు కోదూరు నీలకంతారెడ్డి, పిన్నేపల్లి సాగునీటి సంఘం అధ్యక్షులు విశ్వేశ్వరరావు, సూర్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

పట్టాభిరాముడి రథోత్సవం రమణీయం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: భక్తుల కొంగు బంగారం శ్రీ పట్టాభి సీతారాములు రథోత్సవం బుధవారం కళ్యాణదుర్గంలో ఘనంగా జరిగింది. వేలాది మంది భక్తుల కోలాహలం నడుమ ఉదయం నుండి ఆలయంలో పూజలు నిర్వహించారు. స్థానిక కోట వీధిలో ఉన్న బాలికల పాఠశాల నుండి మేడ వీధి గుండా గాంధీ చౌక్ వరకు రథోత్సవం సాగింది . మేళాలు తాళాలు, మంగళ వాయిద్యాలు, గురవయ్య నాట్యాలు ఊరాలు నాట్యాలతో కోలాహలంగా సాగిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రారంభించారు. సాయంత్రం ఐదు గంటల నుండి 6 గంటల వరకు పట్టణ వీధుల్లో రథోత్సవం ఘనంగా జరిగింది. భక్తులు స్వామి వారికి నైవేద్యంగా అరటి పండ్లు ఇచ్చి తమ కోర్కెలు తీర్చుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహిళా భక్తులకు ముగ్గుల పోటీలు పెట్టి విజేతలకు ఆలయ కమిటీ చైర్మన్ అవినాష్ చేతుల మీదుగా నగదు అవార్డు అందించారు. అన్నదాన కార్యక్రమం తీర్థప్రసాదాలతో రథోత్సవం ముగిసింది.

మీ ఇంటికి మీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్: అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో కుక్కల పేరుతో 45 లక్షల రూపాయల అవినీతి జరిగిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఖచ్చితంగా దీనిపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. 17 డివిజన్లో ఆయన మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం ఏడు గంటల నుంచి అధికారులు, స్థానిక నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా కాలనీలో వీధిలైట్లు, డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఇక్కడ కనీసం చిన్న పని కూడా చేయకుండా ప్రజలను ఇబ్బంది పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 25 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. నాలుగు పంచాయతీల పరిధిలో ఆరున్నర కోట్ల రూపాయలతో రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. నగరంలో కుక్కల సమస్యలకు త్వరలోనే పరిష్కారం చూపిస్తామని 15 రోజుల్లో ఇందుకు సంబంధించిన పనులు మొదలవుతాయన్నారు. మరోవైపు జాతీయ రహదారి పనులు సరిగా చేయలేదని ఎక్కడ చూసినా వంకర టింకర రోడ్లు కనిపిస్తున్నాయన్నారు. క్లాక్ టవర్ వద్ద కూడా రోడ్డు సమస్య ఉందని దానికి త్వరలోనే పరిష్కారం చూపిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి వేగంగా జరుగుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మణికంఠ బాబు, సికిందర్, పోట్ల వేణు, నాగేశం నాయుడు, నాగరాజు, హరి ప్రసాద్, సాయి ఈశ్వరి, మాజీ కార్పొరేటర్లు సరిపుటి రమణ, రాజారావు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీ నరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి నాయకులు గోపాల్ గౌడ్, ముస్తాక్, ఎస్.బి.కె శ్రీధర్, తాటి మధు, ఇస్మాయిల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పదెకరాలున్న రైతులకు కూడా డ్రిప్పు, స్ప్రింక్లర్లు

విశాలాంధ్ర-రాప్తాడు : కరవు ప్రాంతం అనంతపురం జిల్లా వంటి రైతులకు డ్రిప్పు స్ప్రింక్లర్లు ఎంతో అవసరమని, పదెకరాలున్న రైతులకు కూడా వీటిని సబ్సిడీపై అందించేలా చూస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు, రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాల రైతులకు సబ్సిడీపై 840 మంది రైతులకు మంజూరు కాగా బుధవారం 214 మంది రైతులకు రూ.2.60కోట్లు విలువ చేసే పరికరాలను పంపిణీ చేశారు. రాప్తాడు మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, అధికారులు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు. అదేవిధంగా మూడు మండలాలకు చెందిన 129మంది రైతులకు పెరటి కోళ్ల పెంపకం యూనిట్లు మంజూరు కాగా అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే పరిటాల సునీతతోపాటు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో నీఎమ్మెల్యే మాట్లాడుతూ నీటి వనరులు చాలా తక్కువగా ఉన్న నేపథ్యంలో గతంలో సీఎం చంద్రబాబు డ్రిప్పు, స్ప్రింక్లర్లను అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. అయితే వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇవి మంజూరు కాక రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్సిడీతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందిస్తోందన్నారు. అయితే ఐదు ఎకరాల వరకు ఉన్న రైతులకు 90 శాతం సబ్సిడీ ఉంటుందని 10 ఎకరాలు ఉన్న రైతుకు 70% సబ్సిడీ ఉందన్నారు. 10 ఎకరాలు ఉన్న రైతుకు కూడా పూర్తిస్థాయిలో సబ్సిడీ అందించాలని ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. పెరటి కోళ్ల పెంపకం ద్వారా చాలా ఆదాయం ఉంటుందని ఇంటి వద్దనే ఉండి ఉపాధి పొందవచ్చన్నారు. ఏపీఎంఐపీ పీడ్ రఘునాథ్ రెడ్డి, ఏపీడీ ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కొరకే పౌర్ణమి గరుడసేవ

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజా సంక్షేమం కోసమే ప్రతినెల పౌర్ణమి గరుడసేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆలయ అడహక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణ నందు పౌర్ణమి గరుడ సేవలను నిర్వహించారు. తొలుత స్వామివారికి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించిన తదుపరి, ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో స్వామివారిని వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ ఆశీనులు చేశారు. అర్చకులు కోనేరాచార్యులు మకరంద బాబు భాను ప్రకాష్ చక్రధర్ స్వామి వారిని ప్రత్యేక పూజలతో పాటు వివిధ పూలలతో అలంకరణ చేసిన వైనం అందరిని ఆకట్టుకుంది. అనంతరం చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతినెల ధర్మవరం పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానములలో నిర్వహించే సాంప్రదాయ పద్ధతిలో ఇక్కడ ఈ గరుడ సేవలను నిర్వహిస్తున్నామని, దాతల సహాయ సహకారములతోనే చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహణలో రాష్ట్రానికి మంచి శుభం కదుగుతుందని వారు తెలిపారు. దాతలైన ఉమాదేవి, రంగయ్య దంపతుల పేరిటన ప్రత్యేక పూజలతో పాటు ఆలయ చైర్మన్ చేతుల మీదుగా వారిని ఘనంగా సత్కరించారు. తదుపరి అన్నమయ్య సేవామండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన సంకీర్తనలు అందర్నీ ముగ్ధుల్ని చేశాయి. ఈ సందర్భంగా అన్నమయ్య సేవా మండలి ఆధ్వర్యంలో, దాతల సహకారంతో మధ్యాహ్నం 500 మందికి పైగా భక్తాదులకు భోజన పంపిణీ కూడా చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు, పట్టణ ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నీటి కొరత సమస్యరానికుండా చూడండి

విశాలాంధ్ర-ముదిగుబ్బ:ఆరోగ్య,కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు. ముదిగుబ్బ మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ రివ్యూ మీటింగ్ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అధికారులతో మాట్లాడుతూముదిగుబ్బ మండల కేంద్రములో త్రాగు నీరు 20రోజుల ఒక్కసారి వస్తున్నాయి. మండల కేంద్రంలో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ముదిగుబ్బలో దాదాపు 32 బోర్లు మరియు చేతి పంపులు 24 వున్నప్పటికి నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. మండలం మొత్తం పైపులైన్ సర్వే చెయ్యండి దానికి తగు ఖర్చు విద్యుత్ వలన హెచ్చుతగ్గుల ఓల్టేజ్ సమస్యతో మోటార్ సమస్య వస్తే, కాంట్రాక్టర్ స్పందించక పోతే మండల గ్రాంటులో లేదా పంచాయతి గ్రాంటు ఫండ్స్ లో సద్వినియోగం చేసుకోండి అని పేర్కొన్నారు. ఇంకా ఐదుగురు ఆర్డబ్ల్యూఎస్ ఉద్యోగస్తులు కావాలని త్రాగునీటి సిబ్బంది ఎంపీపీ తో పేర్కొన్నారు. ఈ రోజు నుండి ఈనెల 20వ తేదీ లోగా మండలంలో ప్రతి ఇంటికి త్రాగు నీరు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమములో ఎంపిడిఓ దివాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్, గ్రేడ్ 1 పంచాయితి సేకెట్రి మంజుల, ఇంజనీరింగ్ ఏఈ వినోద్ తదితరులు ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మిట్స్తో ఇన్స్పయిర్ సాఫ్టెక్ సొల్యూషన్స్ ఒప్పందం

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో ఏం.బి.ఏ విభాగము చెన్నై లోని ఇన్స్పయిర్ సాఫ్టెక్ సొల్యూషన్స్, ధార హెచ్ఆర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కన్సల్టింగ్ కంపెనీ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఆ సంస్థల ఫౌండర్ అండ్ సి.ఈ.ఓ డాక్టర్ కార్తికేయ భాను, మేనేజింగ్ డైరెక్టర్, సి.ఏ ఆనంద, మరియు విభాగాధిపతి డాక్టర్ గీత దేవి ఒప్పంద పత్రాల పై సంతకాలు అందుకున్నారు. డాక్టర్ కార్తికేయ భాను మాట్లాడుతూ.. ఈ ఒప్పందము తో ఇంజనీరింగ్, ఏం.బి.ఏ మరియు ఏం.సి.ఏ విద్యార్థులకు ఇంటర్న్షిప్లు, అకడమిక్ ప్రాజెక్ట్లు, ప్లేస్మెంట్ ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్ ఆఫర్లలో అవకాశాలను అందించడం, విద్యా, వృత్తిపరమైన వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు అన్నారు. కోడింగ్ ఎడ్జ్: సమస్య పరిష్కారంలో జావా, డిఎస్ఏ పాత్ర పై విద్యార్థులకు అవగహన కల్పించారు. సాఫ్ట్వేర్ అభివృద్ధి, పోటీ ప్రోగ్రామింగ్, పరిశ్రమ-స్థాయి అప్లికేషన్లలో విస్తృతంగా ఉపయోగించే బహుముఖ ప్రోగ్రామింగ్ భాషగా జావా ఎలా పనిచేస్తుందో నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ గీత దేవి, కళాశాల ఐ.ఐ.ఐ.సి సెల్ ఇంచార్జ్ డాక్టర్ జైస్వాల్, శ్రీకాంత్, ఈవెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షులుగా కటికం మల్లేష్

విశాలాంధ్ర-ఉరవకొండ: గత అనేక రోజులుగా వివాదాస్పదమవుతూ వస్తున్న ఉరవకొండ దేవాంగ సంక్షేమ సంఘం కళ్యాణ మండపం అధ్యక్షుని ఎన్నిక ఎట్టికెలకు బుధవారం స్థానిక దేవాంగుల కళ్యాణమండపంలో దేవాంగ కుల పెద్దమనుషుల కమిటీ ఆధ్వర్యంలో ప్రశాంతంగా ఏకగ్రీవంగా కటికం మల్లేష్ ను నూతన అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దేవాంగ సంక్షేమ సంఘం కుల పెద్దలు అయినా చిట్టా శ్రీధర్, కొమ్మసాని బాలచంద్ర, నున్న రంగనాయకులు ఎం సి నాగభూషణం, మిడతల చంద్రమౌళి మాట్లాడుతూ నూతన అధ్యక్షుడు మరియు పాలకవర్గం సభ్యులు కళ్యాణ మంటపం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా కుల సోదరులు మరియు పెద్దలు అభిప్రాయాలను సలహాలను పరిగణలోకి తీసుకొని అభివృద్ధి వైపు నడిపించాలని పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన కటకం మల్లేష్ ను పలువురు దేవాంగ సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కుల సోదరులు నిమ్మల ప్రసాద్ రెడ్డి నాగరాజు, కొత్త మురళీకృష్ణ, చిట్టా రఘు, ఆర్.సి ప్రసాద్, దోనపర్తి ప్రతాప్, మరియు కుల సోదరులు పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ జిల్లా అధ్యక్షునికి సత్కారం

విశాలాంధ్ర-యాడికి : అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డిని బుధవారం ఆయన నివాసంలో యాడికి నూతన వైసిపి మండల కన్వీనర్ ఎం సంజీవరాయుడు, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి. అనంత వెంకట్రాంరెడ్డిని శాలువాలు పూలహారాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంజీవ రాయుడు మాట్లాడుతూ యాడికి వైసీపీ మండల కన్వీనర్గా ఎంపిక చేసినందుకు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి, అనంతపురం వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, వైసిపి నాయకులు కేశవరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఓబుల్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

జాతరకు విరాళం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని మడేనహల్లి గ్రామంలో వచ్చే మంగళవారం మారెమ్మ జాతర నిర్వహించడంతో గ్రామస్తులంతా రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి దగ్గరికి వెళ్లి మన గ్రామంలో మారెమ్మ జాతర కోసం విరాళం ఇవ్వాలని కోరగా మనసున్న మెట్టు గోవింద రెడ్డి మారెమ్మ జాతరకు తన వంతు రూ.25 వేలు రూపాయలను గురువారం వైసీపీ మండల కన్వీనర్ రవీంద్రారెడ్డికి అందజేశారు. ఆ మొత్తాన్ని గ్రామానికి వెళ్లి రాయదుర్గం బీసీ సెల్ అధ్యక్ష తొండ వెంకటేశులు రవీంద్రారెడ్డి వెళ్లి గ్రామస్తులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

వైసీపీ మండల కన్వీనర్కి సన్మానం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం నూతనంగా ఎన్నికైన వైసీపీ మండల కన్వీనర్ రవీంద్రారెడ్డికి రాయదుర్గం బీసీ సెల్ తాలూకా అధ్యక్ష తొండ వెంకటేష్ రవీంద్ర రెడ్డికి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో మర్రిస్వామి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యోగివేమన ప్రాజెక్టు కాలువకు గండ్లు

స్పందించని అధికారులు

స్వచ్ఛందంగా పూడ్చిన రైతులు

విశాలాంధ్ర-ముదిగుబ్బ : ముదిగుబ్బ మండలంలో యోగివేమన ప్రాజెక్టు కుడికాలువకు గండ్లు పడి నాలుగు రోజులుగా నీరు వృథాగా పోతుంది. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ఎటువంటి స్పందన లేకపోవడంతో రైతులు, ప్రాజెక్టు కాలువ చార్లు, స్థానికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.తమ పంట పొలాలకు నీరు అందక పోతే తీవ్ర నష్టాలు వాటిల్లుతాయని భావించిన రైతులు, స్వంతంగా ట్రాక్టర్లతో ఇసుక మూట లు తీసుకెళ్లి గండ్లు రైతులే సమస్య పరిష్కరించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వేసవి కాలం దగ్గరపడుతున్న వేళ నీటి విలువ తెలుసుకుని, మిగతా కాలువల్లో ఇలాంటి పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నీరు వృథా అవుతున్నా స్పందించని అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా మైలార లింగేశ్వరుడికి ధోనీ పూజ

విశాలాంధ్ర - అగళి : మండల కేంద్రమైన అగళి ఎస్సీ కాలనీ లో బుధవారం శ్రీ మైలార మైలార లింగేశ్వర స్వామి ధోని పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. కం అనంతరం ధోని పూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గో రవయ్యలు నృత్యం చేస్తూ భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నారు.